www.jananinadam.com RNI NO:TGTEL/25/A0870 Follow

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక



## జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ, అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460




మంగళవారం 30-06- 2026
సంపుటి: 2 సంచిక: 66

ఆసిఫాబాద్ Asifabad | హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS

పేజీలు : 10
వెల: రూ.2.00

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

## కావడిగుండ్ల గ్రామంలో పెద్దపులి సంచారం

**భద్రాద్రి,29 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామ శివారులో పెద్దపులి సంచరించి ఎద్దుపై దాడికి యత్నించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పశువులు, గ్రామస్థుల అప్రమత్తతతో పులి అడవిలోకి వెళ్లిపోగా, అటవీశాఖ అధికారులు పాదముద్రల ఆధారంగా గాలిస్తూ సాయంత్రం, రాత్రి వేళల్లో ఒంటరిగా అడవికి వెళ్లవద్దని ప్రజలను హెచ్చరించారు.



# మంగళవారం రైతు భరోసా పంపిణీ

### పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్29:తెలంగాణ రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా పంపిణీ సదస్సు హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరగనుంది. తొలుత మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించాలని ప్రభుత్వం భావించినప్పటికీ వర్షాల కారణంగా ఆ కార్యక్రమాన్ని రద్దు చేశారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.30వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఈ సదస్సు ప్రారంభమవుతుంది. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా రైతులు, రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొంటారు.



## తెలంగాణ వ్యాప్తంగా ఓటర్ల సవరణ ప్రక్రియ జరుగుతుంది

### మంత్రి పొన్నం

**హైదరాబాద్29:** రాష్ట్రంలో ఓటర్ల సవరణ ప్రక్రియ జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ బీఎల్వోలు లు ఇచ్చే ఎన్యూమరేషన్ ఫారం నింపాలి..మీ ఓటు లిస్ట్ లో గల్లంతు కాకుండా చూసుకోవాలి . 2002,2025 ఓటరు జాబితా కి అనుగుణంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో 60 వేల ఓట్లు తటస్థంగా ఉన్నాయి.. రాష్ట్రంలో దాదాపు కోటి ఓట్లు తటస్థంగా ఉన్నాయి ..తటస్థంగా ఉంటే ఓట్లు పోయినట్టు కాదు .. మనం ఫారం నింపి ప్రూఫ్స్ చూపెట్టి ఓట్లు పోకుండా చూసుకోవాలి . ప్రతి ఒక్కరి ఫారం నింపాలి.. జూలై 31 న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వస్తుంది. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా పోకుండా బీఎల్ఏ, బీఎల్వో లు జాగ్రత్తగవుండాలని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు మన ఆయుధం ఒక ఓటు కూడా పోకుండా జాగ్రత్త వ్యవహరించాలి. బీఎల్ఏ, బీఎల్వో లు ఓటరు సవరణ ప్రక్రియ పై అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.



# బీఆర్ఎస్ దోపిడీతో తెలంగాణ విధ్వంసం

- లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన బీఆర్ఎస్
- మాధవ సేవ - మానవ సేవే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రాన్ని మేము నెంబర్ వన్ గా నిలబెడతాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కబీ

2వ పేజీలో...

**హైదరాబాద్29:** ఆర్ఎస్ పాలకులు ఆర్థిక, సామాజిక దోపిడీకి పాల్పడి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పాలను తమ కుటుంబం కోసం తమ నలుగురి కోసం అన్నట్లుగా పదేళ్లు చేశారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సంపదను నలుగురు కుటుంబ సభ్యులు దోచుకొని ఆ డబ్బుతో నాలుగు చానళ్ల పత్రికలు సోషల్ మీడియా ద్వారా అబద్దాలు పోగేసి ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఉపముఖ్యమంత్రి సతీసమేతంగా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ట మహా కుంభాభిషేక ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు, అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ

**యాదాద్రి29:** యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఇంజనీర్లు, ఉద్యోగులు చేపట్టారు. నల్లబ్యాడ్జీలతో నిరసనకు దిగారు. యాష్ హ్యాండ్లింగ్, బొగ్గు హ్యాండ్లింగ్ టెండర్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ప్రైవేటీకరణ జరిగితే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విధులు బంద్ చేస్తామని యాజమాన్యానికి అల్టిమేటం ఇచ్చారు.




2వ పేజీలో...

## రైతు ఆశీర్వాద సభ లో అందరూ పాల్గొనాలి

### ఉపముఖ్యమంత్రి భట్టి

**మధిర29:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంగళవారం మధిర నియోజకవర్గంలో



## పోషకాలున్న బియ్యం ఉత్పత్తులను ప్రారంభించిన

### మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్ 29:** ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ...సూక్ష్మ పోషక లోపాలను తగ్గించడంలో మెరుగైన పోషక విలువలు ఉన్న ఆహారంతోనే సాధ్యమని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ పార్క్ హయత్ లో టెక్నో సర్వ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిల్లర్స్ ఫర్ న్యూట్రీషియన్ ,కెసిపి న్యూట్రీషియన్ సహకారంతో అన్ లాకింగ్ మార్కెట్ పొటెన్షియల్ అడ్వాన్సింగ్ పోర్టిఫికేసన్ రైస్ ఇన్ తెలంగాణ అండ్ ఏపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కెసిపి న్యూట్రీషియన్ కు చెందిన పోషక విలువలు ఉన్న ఐదు కేజీల బియ్యం ఉత్పత్తులను సంస్థ సీఈవో శ్రీ వైష్ణవి తో కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆవిష్కరించారు. హెచ్ఎంటి సోనామసూరి వంటి ప్రజాదరణ పొందిన బియ్యం అందుబాటులో ఉంచినట్లు సంస్థ సీఈవో శ్రీవైష్ణవి తెలిపారు. ఏపీ తెలంగాణలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాలు ఉన్న బియ్యం ఉత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు ఆమె తెలిపారు. దేశంలో మిల్లర్స్ పర్ న్యూట్రీషియన్ భాగస్వామ్యంతో పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలంటూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



2వ పేజీలో...

## ప్రభుత్వ సేవలు మరింత సులభతరం మనమిత్ర ద్వారా ఫిర్యాదుల స్వీకరణ

### -ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

### జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటనకు సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిపిన అధికారులు

**అమరావతి, జూన్ 29:**
ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర



## కొడంగల్ లో 22 వేల డూప్లికేట్ ఓటర్లు

- రేవంత్ గెలిచింది ఆఓట్లతోనే
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు
- వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే విధానం ఉండాలి
- కొడంగల్ లో 22 వేల డూప్లికేట్ ఓట్లు ఉంటే, 11 వేలు కర్ణాటక ఓటర్లు ఉన్నారు.

**హైదరాబాద్29:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై మాకు చాలా అనుమానాలున్నాయి. సాధారణంగా ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ ను ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి తీసుకోవాలి. కానీ 2025 జనవరి నుంచి వీళ్లు ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ తీసుకుంటున్నారు. ఏటా నిర్వహించే ఎస్ఎస్ఆర్ రిఫరెన్స్ పాయింట్ అయిన జనవరి 1 వ తేదీనే తీసుకోవాలి. కానీ అలా కాకుండా గతేడాది జనవరి 1 తేదీని ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ చేశారు. ఐతే మా భోదన్ లో పరిస్థితి ఎలా ఉందని తెలుసుకుంటే అక్కడ 7 వేలకు పైగా ఓట్లను తీసేశారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు.
వాళ్లు షిఫ్ట్ అయ్యారా, చనిపోయారా? డూప్లికేషన్ ఓట్ల అనేది ఈసీ చెప్పటం లేదు. జనవరి 1, 2025 నుంచి ఇప్పటి వరకు ఏడాదిన్నరలో ఒక్క భోదన్ నియోజకవర్గంలో 7 వేల ఓట్లు డిలీట్ అయ్యాయి. ఈ 7 వేల ఓట్లకు సంబంధించి స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలని మేము ఈసీ ని కోరుతున్నాం. సినిమా యాక్టర్ ప్రకాష్ రాజ్ కి మూడు రాష్ట్రాల్లో ఓటు ఉందని చెబుతున్నారు. ఆ ఓట్లను తొలగించేందుకు ఏడు ఏళ్లు పడితే భోదన్ లో మాత్రం ఏడాదిన్నరలో 7 వేల ఓట్లు తొలగించారు. ఒక నియోజకవర్గంలో 2 శాతం

## సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్ (ఇటణజీతీ ఖజీనిఱుఱివ అష్ట్రతిజీనిణ ) తో మంత్రి లోకేష్ భేటీ సింగపూర్ తో ఏపీ భాగస్వామ్యం బలోపేతంపై చర్చ



2వ పేజీలో...

**ఉండవల్లి 29:** చెన్నైలోని సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్ తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో సింగపూర్ తో ఏపీ భాగస్వామ్యం మరింత బలోపేతంపై ఇరువురు చర్చించారు. భారత్-సింగపూర్ మధ్య సాంకేతికత, వాణిజ్యం, పెట్టుబడులు, సముద్ర సంబంధిత రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని ప్రోత్సహించడంలో ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను మంత్రి లోకేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో పెట్టుబడుల గ్రౌండింగ్ పై దృష్టి సారించాం. రాష్ట్రంలో 750 పరిశ్రమలు వివిధ దశల్లో ఉన్నాయి. ప్రతి 15 రోజులకోసారి ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షిస్తున్నాం. రాష్ట్రంలో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి కంపెనీలు ఏపీకి వచ్చాయి. రాష్ట్రంలో గతేడాది కంటే జీఎస్టీ వసూళ్లలో వృద్ధి నమోదైంది. గతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పారదర్శక విధానంలో ముందుకు వెళ్తున్నాం. సింగపూర్ తో బలమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నామని చెప్పారు. ఇటీవల సింగపూర్ అధ్యయన యాత్రకు

# బీఆర్ఎస్ దోపిడీతో తెలంగాణ విధ్వంసం

**మొదటిపేజీ తరువాయి...**



అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మాధవ సేవ మానవ సేవ అనే మన సంస్కృతి విలువలతో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలు తీర్చడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిలబెట్టగలమని భారత రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఇదే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు. ?బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ఉప ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆనాటి ప్రభుత్వంలో ఒకరిద్దరు వ్యక్తులు రాష్ట్ర వనరులన్నింటినీ కొల్లగొట్టి, దోపిడీ చేశారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి, కేవలం నలుగురి సంక్షేమం, అభివృద్ధి కోసమే ఆనాడు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని విమర్శించారు. ?ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పగిస్తే.. ఆ నిధులన్నింటినీ కరిగించి మరో 8 లక్షల కోట్ల రూపాయల అప్పులను మిగిల్చారని డిప్యూటీ సీఎం ధ్వజమెత్తారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నిరుపేదల, మధ్యతరగతి కుటుంబాల అవసరాలను గుర్తిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ఉండకూడదనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి నాలుగు పాయింట్ ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లను తమ ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఇందుకోసం 22,500 కోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలోని 1.06 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ?మార్కెట్‌లో కిలో రూ. 50-55 ధర ఉన్నప్పటికీ, పేద కుటుంబాల్లో ఏ ఒక్కరూ కూడా నాణ్యమైన ఆహారానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రతి వ్యక్తికి 6 కేజీల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని గ్రామాల్లో గ్రామాల్లో 90% కుటుంబాల కరెంట్ బిల్లు ప్రభుత్వమే ప్రతి నెల బిల్లులు చెల్లిస్తోందన్నారు. రాష్ట్రంలోని 30 లక్షల పంప్ సెట్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని అన్నారు. దీనికోసం సంవత్సరానికి రూ. 14,000 కోట్లను ప్రభుత్వం డిస్కమ్‌లకు చెల్లిస్తోందన్నారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు తీసుకునే టికెట్లకు సంబంధించిన నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తోందన్నారు. ఇప్పటివరకు దాదాపు 10,600 కోట్ల రూపాయలను ఈ పథకం కింద ఆర్టీసీకి ఆర్థిక శాఖ చెల్లించడం జరిగిందన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో కర్ణాటక ఓటర్లు

**మొదటిపేజీ తరువాయి...**

కన్నా ఎక్కువ ఓట్లను తొలగించాల్సి వస్తే తొలగించే ప్రతి ఓటరుకు మూడుసార్లు నోటీసులు ఇవ్వాలని ఈసీ నిబంధన ఉంది. కానీ ఆ విధంగా ఎవరికీ నోటీసు ఇవ్వలేదు. ఇస్తే ఈసీ దీని గురించి స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. మా భోదన్ లో 7 వేల ఓట్లు తొలగించటంతో మేము మిగతా నియోజకవర్గాల్లో అలాగే జరిగిందా అన్న అనుమానంతో కొడంగల్ లో చెక్ చేశాం. అక్కడ కేవలం 808 ఓట్లు మాత్రమే డిలీట్ చేశారు. భోదన్ లో ఏడు వేలు ఎలా? కొడంగల్ లో 8 వందలు మాత్రమే ఎలా? కొడంగల్ లో దాదాపు 22, 433 డూప్లికేట్ ఓట్లు కూడా ఉన్నాయి. అందులో దాదాపు వెయ్యి వరకు మేము ప్రింట్ తీశాం. 2018 లో కొడంగల్ ఉన్న ఓట్ల సంఖ్యతో పోల్చుకుంటే 2023 నాటికి దాదాపు 30 వేల ఓట్లు పెరిగాయి. పైగా కొడంగల్ కు పక్కనే ఉన్న కర్ణాటకలోని సెడం అనే నియోజకవర్గం నుంచి 11 వేల మంది ఓటర్లు కొడంగల్ లో ఉన్నారు. సెడంలోనూ కొడంగల్ లోనూ 11 వేల మంది ఓటర్లు ఎలా ఉంటారని ప్రశ్నించారు.


కొడంగల్ లో ఉన్న డూప్లికేషన్, అదే విధంగా సెడం కు సంబంధించిన 11 వేల ఓట్లు కలిపితే 33 వేల ఓట్లు అవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో దాదాపు 33 వేల ఓట్ల మెజార్టీతోనే గెలిచారు. అంటే డూప్లికేట్, అక్రమంగా రిజిస్టర్ చేసుకున్న ఓట్లతో గెలుపు, ఓటములు నిర్ణయించబడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే ఎన్నికల సంఘం ముఖ్యమంత్రికి ఏమైనా ఫేవర్ చేసిందా అనే అనుమానం వస్తోంది. రాష్ట్రంలోని రెండు నియోజకవర్గాల్లోనే ఇలా ఉంటే మిగతా నియోజకవర్గాల్లో పరిస్థితి ఏంటి?కర్ణాటక నుంచి తెలంగాణకు డబ్బులు మాత్రమే కాదు. ఓట్లు కూడా ట్రాన్స్ ఫర్ అయ్యాయా? కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మన దేశంలో వేరే దేశంలో వాళ్లకు ఓట్లు ఉండవద్దని అంటున్నారు. దానికి మేము అంగీకరిస్తాం. కానీ ఒక రాష్ట్రంలో ఓటు ఉన్న వాళ్లకు మరొక రాష్ట్రంలో ఉండవచ్చా? మీరు ఒక రాష్ట్రంలో వేరే దేశ పౌరుడి ఓటు తొలగిస్తే వాళ్లు మరొక రాష్ట్రానికి వచ్చి నమోదు చేసుకోరా? అసలు ఇంటర్ స్టేట్ లో ఓట్ల డూప్లికేషన్ ను ఏరివేసేందుకు ఈసీ దగ్గర మెకనిజమే లేదు. అలాంటప్పుడు 14 వందల కోట్లు పెట్టి ఎస్ఐఆర్ చేయటం వల్ల ప్రయోజనం ఏంటీ? ఈ ఎస్ఐఆర్ ద్వారా దేశంలో డూప్లికేషన్ ఓట్లు ఉండకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ నిర్వహించే పరిస్థితి రావాలి. వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే పరిస్థితి ఉండాలి. కచ్చితంగా ఇంటర్ స్టేట్ మైగ్రేషన్, డూప్లికేషన్ అంశంపై దృష్టి పెట్టాలి. అదే విధంగా దేశంలో ఉండే సంచార జాతుల వాళ్లకు ఏ విధంగా ఓటు ఇస్తారో చెప్పాలి? క ఇంట్లో ఉండే వాళ్లందరికీ ఒకే బూత్ లో ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఎస్ఐఆర్ ద్వారా ఇంటర్ స్టేట్ డూప్లికేషన్ ఓట్లను కూడా కట్ చేయాలి. లేదంటే ఎస్ఐఆర్ కు అర్థం ఉండదు. ఎస్ఐఆర్ అనేది పర్మినెంట్ సొల్యూషన్ గా ఉండాలని మేము కోరుతున్నాం. మాలాంటి కొత్త పార్టీకి ఇది చాలా ఇంపార్టెంట్. కచ్చితంగా ఫెయిర్ గా ఎన్నికల జాబితా సిద్ధం చేయాలని ఈసీని కోరుతున్నాం. మేము లేవనెత్తిన ప్రశ్నలన్నింటికీ ఈసీ సమాధానం చెప్పాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.



# ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మిక తనిఖీ

**రోగుల సమస్యలపై నేరుగా ఆరా, అక్కడికక్కడే పరిష్కారానికి ఆదేశాలు.....**

**ఆళ్లగడ్డ 29:** ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు స్వయంగా వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు సరైన వైద్యం అందుతున్నదా? వైద్యులు, సిబ్బంది సకాలంలో స్పందిస్తున్నారా? మందులు అందుబాటులో ఉన్నాయా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు? అని రోగులు, వారి కుటుంబ సభ్యులను నేరుగా ప్రశ్నించి సమస్యలను తెలుసుకున్నారు. రోగులు తెలిపిన సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు సంబంధిత వైద్యాధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి, లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద రోగికి మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆసుపత్రిలో పరిశుభ్రత, మందుల లభ్యత, వైద్యుల సేవలు, రోగుల పట్ల సిబ్బంది వ్యవహారశైలిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను కార్యాలయానికి పరిమితం కాకుండా నేరుగా క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మిక తనిఖీ ఆసుపత్రి సిబ్బందిలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలనే చైతన్యాన్ని తీసుకొచ్చింది.



# రైతు ఆశీర్వాద సభ లోఅందరూ పాల్గోనాలి

**మొదటిపేజీ తరువాయి...**

నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. , రైతన్నలకు పెట్టుబడి సాయం అందించే కార్యక్రమంలో ఎలాంటి జాప్యం జరగకూడదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కేబినెట్ మంత్రులందరం కలిసి ఒక కీలక నిర్ణయం తీసుకున్నాము. రేపు సాయంత్రం 4:00 గంటలకు హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ సదస్సును లాంఛనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరూ తమ తమ గ్రామాల్లోని రైతు వేదికల ద్వారా ఈ సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరుతున్నాను. ధిర నియోజకవర్గంలో జరగాల్సిన 'రైతు ఆశీర్వాద సభ'కు సంబంధించిన కొత్త తేదీని వాతావరణ పరిస్థితులు అనుకూలించిన వెంటనే త్వరలో ప్రకటిస్తాము. దుగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి, అనంతరం లక్షలాది మంది రైతుల సమక్షంలో మరింత ఘనంగా రైతు ఆశీర్వాద సభను నిర్వహిస్తాం. రైతన్నలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఈ మార్పులు చేశాము.



అందరూ సహకరించాలని కోరుతున్నాననినారు..

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు


**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజావాణికి 172 దరఖాస్తుల రాక**

**రాజన్న సిరిసిల్ల 29:** ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 172 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్ స్థాయి ప్రజావాణిలో...సిరిసిల్ల, వేములవాడలో ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సిరిసిల్ల ప్రజావాణికి మొత్తం 12 దరఖాస్తులు రాగా, అధికారులు స్వీకరించి . సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ప్రజావాణికి మొత్తం 09 దరఖాస్తులు రాగా, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జెడ్పీ సీఈఓ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సేవలు మరింత సులభతరంమనమిత్ర ద్వారా ఫిర్యాదుల స్వీకరణ



**మొదటిపేజీ తరువాయి...**

సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ మేరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించే అంశంపై అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రజలతో నిత్యం సంబంధాలున్న శాఖలు, విభాగాల్లో ప్రభుత్వ సేవలు పొందడం సులభతరం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ మేరకు సేవల్ని సులభతర ప్రక్రియను మొదలు పెట్టామని.. ముందుగా 11 రకాల సేవల్లో ప్రక్రియలను కుదిస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే ప్రజా ఫిర్యాదుల వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఆన్‌లైన్లో ఫిర్యాదులు చేసే అవకాశాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు... మనమిత్ర వాట్సాప్‌లో కూడా ఫిర్యాదులు చేసే అవకాశం కల్పించాలన్నారు. వాయిస్ మెసేజెస్ పెట్టినా వాటిని కూడా ఫిర్యాదులుగా స్వీకరించేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో సుమారు 3 వేల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్య ఉందని.. మూడు నెలల్లో సమస్య పరిష్కరించాలన్నారు. ఈ మేరకు నెట్‌వర్క్ సంస్థలతో మాట్లాడాలని సూచించారు. నవచేతన పేరుతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ చేపట్టిన ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ విధానంపై సమావేశంలో అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పిల్లల ఎదుగుదల, వారి మానసిక, శారీరక పరిస్థితులను అధ్యయనం చేస్తున్నట్టు అధికారులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 33,949 మంది పిల్లలను స్క్రీన్ చేసినట్టు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేవారితో పాటు ఇళ్లకు కూడా వెళ్లి స్క్రీనింగ్ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు చెప్పారు. స్క్రీనింగ్‌తో పాటు... ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై పైలెట్ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

# సహకార సంఘాలు రైతన్నల నేస్తాలు



రాయచోటి ,జూన్ 29: సహకార సంఘాలు రైతన్నల అభ్యున్నతికి సహాయపడే నేస్తాలు అని సంబేపల్లి, దేవపట్ల సహకార సంఘాల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి లు తెలిపారు. సోమవారం సంబేపల్లి, దేవపట్ల సహకార సంఘాల కార్యాలయాల్లో సహకార సంఘాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్లు శివప్రసాద్ రెడ్డి, కోటేశ్వర్రెడ్డిలు మాట్లాడుతూ వచ్చే నెల 6 తేదీ వరకు సహకార సంఘాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వారోత్సవాలలో సదస్సులు నిర్వహించి రైతులకు చేయూతనిచ్చే పలు పథకాలను వివరిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం ,హార్టికల్చర్ తదితర రంగాలలో రైతులకు విరివిగా రుణాలు అందించి వారికి చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. అలాగే రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాల్సిన బాధ్యత రైతుల పైన ఉందన్నారు సంబేపల్లి సహకార సంఘం ఆవరణంలో జూలై 1న ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. సహకార జెండా ఆవిష్కరణ, సహకార రచ్చబండ కార్యక్రమం నిర్వహించి రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో, పర్సన్ కె. సుబ్బరాజు యాదవ్, పర్సన్ పి. రాధ, రాయచోటి సబ్-డివిజనల్ సహకార అధికారి టి. మధు, సంఘ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి. సబ్జాన్, దేవపట్ల సహకార సంఘం సభ్యులు వేణుగోపాల్ నాయుడు కృష్ణం నాయుడు, రాయచోటి సబ్ డివిజనల్ అధికారి మధు ,సీఈవో ఇందాద్ భాష, సిబ్బంది హరినాధ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. సంఘ సిబ్బంది, సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు. రైతులకు సహకార సంఘాల ద్వారా అందుతున్న పంట రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ సేవలు మరియు సహకార ఉద్యమం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా, 01-07-2026న సంభేపల్లి ఖంఅూ మరియు దేవపట్ల ఖంఅూ సంయుక్త ఆధ్వర్యంలో సంభేపల్లి సంఘ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘ సభ్యులు, రైతులు మరియు స్థానిక ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ట్రిపుల్ ఐటీ కు ఎంపికైన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థినిచాగలమర్రి



**చాగలమర్రి 29:** చాగలమర్రి మండల పరిధిలోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నుంచి ఒంగోలు ఐఐఐటీ లో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని కరస్పాండెంట్ ఓ.ా. అన్సర్ భాష గారు తెలిపారు. పాఠశాల విద్యార్థిని అయిన ఐ . ఆనంద కుమారి పదవ తరగతి ఫలితాలలో 591 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలో ఉన్నత స్థాయి ర్యాంకు సాధించడమే కాకుండా ఐఐఐటీ ఫలితాలలో ఒంగోలు లో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థినిని అభినందించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను, వారి కృషి మరియు పట్టుదల, మార్గదర్శకత్వం వల్ల ఈ విజయం సాధ్యమైందని భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందిస్తూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం పాఠశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థిని ఈ అద్భుత విజయం పై తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు

# సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ తేచియాంగ్(ఇటణజీతఖజీనిణుళివ అప్త్రతిజీనిణ )

**మొదటిపేజీ తరువాయి...**

ఏపీ ఉపాధ్యాయుల బృందం వెళ్లిన విషయాన్ని లోకేష్ గుర్తుచేశారు. విద్యారంగంలోనూ అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చినట్లు వివరించారు. రష్యా పర్యటన విశేషాలను పంచుకున్నారు. ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్ మాట్లాడుతూ.. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందంజలో ఉందని.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఏపీ మంత్రుల బృందం, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటనను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఏపీతో భాగస్వామ్యం బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు.

# వార్షిక రుణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 29:** జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. చేతన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జి.ఉపేందర్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ నటరాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను 8 వేల 796 కోట్ల రూపాయల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మార్చ్-2026 వరకు పంట రుణాలకు 2 వేల 541 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వేయి 521 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలకు గాను 922 కోట్ల రూపాయలకు గాను 673 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వ్యవసాయ రంగానికి 4 వేల 322 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 2 వేయి 673 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 1 వేయి 105 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 610 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 138 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 8 కోట్ల 42 లక్షల రూపాయలు, గృహనిర్మాణ రుణాల లక్ష్యం 269 కోట్ల రూపాయలకు గాను 67 కోట్ల 53 లక్షల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 5 వేల 936 కోట్ల రూపాయలకు గాను 3 వేల 449 కోట్ల రూపాయలు, ప్రాధాన్యేతర రంగాల క్రింద 1 వేయి 940 కోట్ల రూపాయలకు గాను 2 వేల 558 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 21 వేల 757 మందికి 248 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ పథకం క్రింద 3 లక్షల 12 వేల 359 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 31 వేల 115 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 3 లక్షల 41 వేల 397 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 42 వేల 194 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా యువతకు శిక్షణ అందించి ఆర్థిక చేయూతతో ప్రోత్సహించాలని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు క్రింద చేపల పెంపకం కొరకు 64 మంది లబ్దిదారులకు, పాడి పశువులకు గాను 308 మంది లబ్దిదారులకు లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. స్వయం ప్రాధాన్యత రంగాలలో రుణాల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన మహిళలకు టస్సర్ అభివృద్ధిపై అవసరమైన శిక్షణ అందించి ప్రోత్సహించాలని, ఒకే రకమైన వృత్తి కొనసాగించేవారు ఒక క్లస్టర్ గా ఏర్పడి వ్యాపారం చేసినట్లయితే ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. స్త్రీ నిధి రుణాలను ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతులకు రుణాల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి వినతులపై సత్వర చర్యలు...

**పెండింగ్ లేకుండా చూడాలని అధికారులకు సూచన.**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 29:** ప్రజావాణికి వచ్చే ప్రతి వినతిని సత్వరమే పరిష్కరించి, ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను శాఖల వారీగా ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కార పురోగతిపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దని సూచించారు. ప్రజావాణిలో భాగంగా సిర్పూర్(టి) మండలం లక్ష్మీపూర్ బెంగాలీ క్యాంపుకు చెందిన తీతీ మండల్ దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని వినతి సమర్పించారు. తిర్యాని మండలం గోయగాం గ్రామానికి చెందిన అడ జంగు తన భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించి సాగు చేస్తున్నారని, న్యాయం చేయాలని కోరారు. కాగజ్‌నగర్ ఓల్డ్ కాలనీకి చెందిన మహమూద్ ఫాతిమా తనను 14వ వార్డు అంగన్‌వాడీ టీచర్‌గా బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌కు చెందిన దుర్గం దుర్గాబాయి తన అనుమతి లేకుండా భూమిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని ఫిర్యాదు చేశారు. రెబ్బెన మండలం రాజారం గ్రామానికి చెందిన కాటుకూరి అంజయ్య తాను సాగు చేస్తున్న భూమిలో అటవీ శాఖ అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని విన్నవించారు. ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామానికి చెందిన కోట మొండయ్య ఓపెన్‌కాస్ట్ గనుల వల్ల తన భూమి కోల్పోయానని, తగిన నష్టపరిహారంతో పాటు ఇంటి స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే ఆదివాసులకు న్యాయం

**ఆత్రం సుగుణక్క**



**జననినాదం,సిర్పూర్(యు),గాదిగూడ 29:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆదివాసీల సంక్షేమానికి నిజమైన ప్రాధాన్యం లభించిందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. సోమవారం గాదిగూడ మండలం ధాబా-బి గ్రామపంచాయతీలో పర్యటించి గ్రామస్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాదిగూడ మండలం అత్యధికంగా ఆదివాసులు నివసించే వెనుకబడిన ప్రాంతమని చెప్పారు. తాను మానవ హక్కుల వేదికలో పనిచేసిన సమయంలో మండలంలోని గూడెల్లో పర్యటించి బాలింతల మరణాలు, రహదారుల సమస్యలపై పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఆదివాసీల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీడీఏ ఏర్పాటు చేయడం, గిరిజన ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పడం, పోడు భూములకు పట్టాలు అందించడం ద్వారా ఆదివాసీల సంక్షేమానికి కృషి చేసిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గిరిజన గూడెల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వేసవిలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని గాదిగూడ మండలంలో తొమ్మిది బోర్లు తవ్వించినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా మండల అభివృద్ధి, ఆదివాసీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిడాం వామన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలత, మాజీ మండల అధ్యక్షుడు పరుశరాం, సర్పంచులు, పార్టీ నాయకులు, ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణకు 45 మంది యువత..

**కలెక్టర్ జెండా ఊపి బస్సు ప్రారంభం**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 29:** నైపుణ్య శిక్షణతో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని కలెక్టర్ కె. హరిత అన్నారు. హైదరాబాద్ జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు నెలలపాటు నిర్వహించనున్న ఉచిత నైపుణ్య శిక్షణకు ఎంపికైన అభ్యర్థులతో బయలుదేరిన బస్సును సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జెండా ఊపి బస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ అందిస్తున్న ఉచిత శిక్షణ నిరుద్యోగ యువతకు ఉపయోగపడుతుందని చెప్పారు. జైనూర్, సిర్పూర్, లింగాపూర్, తిర్యాని, కెరమెరి ఆదివాసీ మండలాలకు చెందిన 45 మంది యువతి, యువకులు ఈ శిక్షణకు ఎంపికయ్యారని తెలిపారు. శిక్షణను పూర్తి చేసి మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కిరణ్, సింగరేణి డీజీఎం కిరణ్ బాయి, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ వేగవంతం చేయాలి..

**బిఎల్ఓ లతో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కె.హరిత**




**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 29:** ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణను వేగవంతం చేయాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్డీఓ లోకేశ్వరరావుతో కలిసి తహసీల్దార్లు, బీఎల్‌వోలతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లకు ఇప్పటికే 90 శాతం ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని త్వరితగతిన పంపిణీ చేసి, ఇంటింటికీ వెళ్లి నింపిన ఫారాలను సేకరించాలని సూచించారు. ఫారాల్లో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, క్యూఆర్ కోడ్ స్కాన్ అనంతరం అవసరమైతే బీఎల్‌వో యాప్‌లో సవరణలు చేయాలని ఆదేశించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి పైగా ఓటర్లు ఉంటే రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా రూపొందించాలని, ముఖ్యంగా విఐపీ ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. టీ-ఫైబర్ విస్తరణకు అనువైన ప్రాంతాలను గుర్తించి సంబంధిత డివిజన్లకు వెంటనే నివేదికలు పంపించాలని సూచించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంఘాలు ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

**యూనిఫాంల కుట్టుడు పనులు 10 రోజుల్లో పూర్తి చేయాలి**

**పారిశుధ్యం, పోషకాహారం, హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన పెంచాలి**





**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 29:** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మహిళా సంఘాలు చురుకైన భాగస్వాములుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫాంల కుట్టుడు పనులను మిషన్ మోడ్‌లో చేపట్టి వచ్చే పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని చెప్పారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి ఇంటిని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలును మహిళా సంఘాలు పర్యవేక్షించాలని కోరారు. మహిళలు, బాలికల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ఐరన్ మాత్రలు, పోషకాహార కిట్ల పంపిణీతో పాటు రక్త పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. 14--15 ఏళ్ల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, డీపీఎంలు, డీఆర్‌డీఏ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నీళ్ల కోసం రోడెక్కిన గిరిజనులు

**ప్రధాన రహదారి పై రాస్తారోకో..**





**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 29:** మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో మండలంలోని బాబుఝరి, పట్నాపూర్, శివగూడ తదితర గ్రామాల గిరిజనులు సోమవారం ఆందోళనకు దిగారు. ప్రధాన రహదారిపై 15 నిమిషాల పాటు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎత్తయిన కొండ ప్రాంతం కావడంతో ఆయా గ్రామాల్లో చేతి పంపులు లేకపోవడంతో గ్రామస్తులు పూర్తిగా మిషన్ భగీరథ నీటిపైనే, పురాతన బావులపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే గత కొన్ని రోజులుగాకొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు అంతరాయం ఏర్పడుతుంది. తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో పాటు పశువులు కూడా తాగునీటి కోసం అల్లాడుతున్నాయని తెలిపారు. ప్రతి ఏడాది ఇదే సమస్య ఎదురవుతున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని మండిపడ్డారు. సమాచారం అందుకున్న ఏఎస్ఐ భీంరావు కానిస్టేబుల్ రవీందర్ సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. అయితే "కలెక్టర్ వచ్చే వరకు రోడ్డు వీడేది లేదు.. తాగునీటి సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలి" అంటూ గిరిజనులు నినాదాలు చేశారు. పోలీసుల చొరవతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోతో ఫోన్‌లో మాట్లాడించడంతో గిరిజనులు ఆందోళన విరమించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన ముగిసింది. ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించిన వారిలో ఉప సర్పంచ్ గోపాల్, రాథోడ్ సుభాష్, సోనేరావు, మూట ఎల్లయ్య, మాన్కు, జంగు తదితరులు పాల్గొన్నారు

# పోలియో రహిత లక్ష్యానికి ఇంటింటి సర్వే

**మిగిలిన చిన్నారులను గుర్తించి చుక్కల పంపిణీపై అధికారుల దృష్టి**



**జననినాదం, తిర్యాణి 29:** పల్స్ పోలియో ప్రత్యేక కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తిర్యాని మండలంలో సోమవారం ఇంటింటి సర్వే చేపట్టారు. పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోయిన ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి వారికి టీకాలు అందించడమే లక్ష్యంగా ఆరోగ్య శాఖ బృందాలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాయి. తిర్యాణి, తలండి, గిన్నెధరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కొనసాగుతున్న సర్వేను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గిన్నెధారి పీహెచ్‌సీ వైద్యాధికారి మొబైల్ బృందంతో కలిసి సుంగాపూర్, పంగిడిమాధర గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును తనిఖీ చేశారు. అనంతరం పంగిడిమాధర అంగన్‌వాడీ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణ, టీకాల నిల్వకు సంబంధించిన కోల్డ్‌చైన్ వ్యవస్థను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఐదేళ్లలోపు పిల్లలు ఎవరూ పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# పేదరికాన్ని జయించి పీహెచ్‌డీ సాధించిన గిరిజన యువకుడు

**మేడిగూడకు చెందిన రాహుల్‌కు డాక్టరేట్**



**జననినాదం,సిర్పూర్(యు),గాదిగూడ 29:** మండలం మేడిగూడ గ్రామానికి చెందిన బన్సుడే రాహుల్ పేదరికాన్ని అధిగమించి పొలిటికల్ సైన్స్ (రాజనీతి శాస్త్రం) విభాగంలో పీహెచ్‌డీ పట్టా సాధించారు. వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించిన రాహుల్ చిన్నప్పటి నుంచి ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించారు.రాహుల్ తండ్రి బన్సుడే సిద్ధార్థ్ వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించారు. 2022లో పీహెచ్‌డీలో ప్రవేశం పొందిన రాహుల్, సిక్కిం ఆల్పైన్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ సునీత్ కాశివ్ పర్యవేక్షణలో 'తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన వర్గాల్లో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడంలో విద్య, మీడియా పాత్ర' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ప్రస్తుతం ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగంలో అతిథి అధ్యాపకుడిగా సేవలందిస్తున్న రాహుల్, తన గ్రామానికి, జిల్లాకు గౌరవం తీసుకొచ్చారు. ఆయన విజయంపై గ్రామస్తులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. పట్టుదలతో కృషి చేస్తే ఎలాంటి ఆర్థిక ఇబ్బందులనైనా అధిగమించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని రాహుల్ నిరూపించారని కొనియాడారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి స్టిచ్చింగ్ హబ్


**డీఆర్‌డీఓ దత్తారాం**

**ఐకెపి కార్యాలయంలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ.. వీఓ భవన పనుల పరిశీలన**



**జననినాదం, సిర్పూర్(యు) 29:** మహిళల స్వయం ఉపాధి, ఆర్థికాభివృద్ధికి మండల సమాఖ్య స్టిచ్చింగ్ హబ్ దోహదపడుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) దత్తారాం అన్నారు. సిర్పూర్(యు) మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టిచ్చింగ్ సెంటర్ (హబ్)ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయ ఆవరణలో రూ.3 లక్షల వ్యయంతో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. మహిళలు, వికలాంగులు, సిబ్బందికి ఉపయోగపడేలా నిర్మిస్తున్న ఈ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. వీఓ కార్యాలయ భవనాన్ని నాణ్యమైన సామగ్రితో నిర్మాణ పనులు చేపట్టి, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, డీపీఎం నరేందర్, ఏపీఎంలు రమేష్, కృష్ణారావు, సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆత్రం రాధా, సీసీలు, ఈజీఎస్ టీఏలు, వీఓఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రహదారికి 'శ్రమదాన' చికిత్స మార్క శంకర్ గౌడ్ సేవా స్ఫూర్తి



**జననినాదం, తిర్యాణి 29:** అధికారుల నిర్లక్ష్యంతో గుంతలమయంగా మారిన తిర్యాణి-- తాండూర్ ప్రధాన రహదారిపై ఓ ప్రభుత్వ ఉద్యోగి స్వయంగా శ్రమదానం చేసి ఆదర్శంగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ, ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో యూ డి సి గా విధులు నిర్వహిస్తున్న మార్క శంకర్ గౌడ్ సోమవారం తట్ట, పారతో రోడ్డుపక్కనున్న మట్టిని తీసుకొచ్చి ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చారు. రహదారి దుస్థితి వల్ల రోజూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని, ప్రభుత్వ ఉద్యోగినైనా ముందుగా పౌరుడినేనని, ప్రజల భద్రత కోసం తన వంతు బాధ్యతగా గుంతలను పూడ్చినట్లు తెలిపారు. శంకర్ గౌడ్ సేవా స్ఫూర్తిని స్థానికులు అభినందించారు. తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా ఆర్‌అండ్‌బీ శాఖ వెంటనే రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి బీటీ రహదారిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 29:** జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న ఎస్.సి., ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్. సి., ఎస్. టి. ల అభివృద్ధి, కేసులు, ఎన్ ఫోర్స్ మెంట్ అమలు అంశాలపై తీసుకుంటున్న చర్యలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎస్.సి., ఎస్.టి. లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఇండ్లు నిర్మించుకోలేని వారికి గుత్తేదారుల సమన్వయంతో ఇల్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు తదితర సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రగతికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, గురుకులాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించాలని, విద్యార్థులకు క్రమశిక్షణ అలవాటు చేయాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అధికారుల చొరవతో ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ ద్వారా కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి, నిషేధిత మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక నిఘా చేపట్టాలని, జిల్లాలో క్రయ విక్రయాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో బెల్ట్ షాపులు అధికమవడంతో యువత పక్కదారి పడుతుందని, నియంత్రించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పారిశుధ్యం, త్రాగునీరు ఇతర ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సంబంధిత జనాభా అధికంగా ఉన్న జిల్లాలోని 7 గ్రామాలకు అదనంగా 20 లక్షల రూపాయల చొప్పున గ్రామపంచాయతీ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. విజిలెన్స్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందని, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను వివరించాలని, సంక్షేమ వసతి గృహాలలో ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల నియంత్రణపై ఎస్.సి., ఎస్.టి. లకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాలను గ్రామపంచాయతీలలో నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికి హక్కులపై అవగాహన కలుగుతుందని తెలిపారు. కేసుల పరిష్కారంలో సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సరైన ఆధారాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల నిరోధంపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి రిహాబిటేషన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆబ్కారీ - మద్య నిషేధ శాఖ సమన్వయంతో బెల్ట్ షాపుల నియంత్రణపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ, చిలుక రాజనర్సు, దుర్గం ఎల్లయ్య, పెద్ది రాజన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, గిరిజన అభివృద్ధి, టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్. శాఖల అధికారులు, కలెక్టరేట్ బి విభాగం పర్యవేక్షకులు మధుసూదన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సాకారంతో దర్బాతాండ గ్రామంలో తీరిన నీటి కష్టాలు



**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామస్తులు**

**నెరడిగొండ29:** నెరడిగొండ మండలంలోని దర్బాతాండ గ్రామంలో నీటి సమస్య ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ్రామంలో బోరు వేయించి గ్రామస్తుల నీటి కష్టాలు తీర్చినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**జననినాదం, లింగాపూర్ 29:** మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సోమవారం కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను స్థానిక సర్పంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం గొప్ప ఊరటనిస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**ఐకెపి కార్యాలయ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ**




**జననినాదం,సిర్పూర్(యు), 29:** సిర్పూర్ (యు) మండల కేంద్రంలోని ఐకెపి (ఐకేపి) కార్యాలయ ఆవరణలో రూ. 3 లక్షల నిధులతో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు పిడి దత్తరాం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఐకెపి కార్యాలయానికి వచ్చే మహిళలు, వికలాంగులు మరియు సిబ్బందికి ఇకపై మరుగుదొడ్ల ఇబ్బంది కలగకుండా ఈ నిర్మాణం ఉపయోగపడుతుంది.పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, నిర్మాణ పనులను ఎలాంటి అలసత్వం వహించకుండా, వేగంగా పూర్తి చేయాలని పీడీ దత్తరామ్ కాంట్రాక్టర్‌ను మరియు అధికారులను ఆదేశించారు.

## జలపాతంలో నీటి ప్రవాహం..సందర్శనకు నో ఎంట్రీ

**భద్రతా ఏర్పాట్లు పూర్తయ్యాకే అనుమతి**

**ఈటీసీ ఛైర్మన్ తుంరం గోపాల్**



**జననినాదం,తిర్యాణి 29:** ఇటీవల కురిసిన వర్షాలతో తిర్యాణి మండలంలోని చింతల మాదర జలపాతం వద్ద నీటి ప్రవాహం ప్రారంభమైనా, ప్రస్తుతం పర్యాటకులను అనుమతించడం లేదని ఈటీసీ ఛైర్మన్ తుంరం గోపాల్ అన్నారు. గతేడాది మాదిరిగానే అటవీ శాఖ అధికారుల అనుమతి, అవసరమైన భద్రతా ఏర్పాట్లు పూర్తయిన తర్వాతే సందర్శకులకు ప్రవేశం కల్పిస్తామని, అనుమతి వచ్చే వరకు ఎవరూ జలపాతం వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించవద్దని, భద్రతా నిబంధనలు పాటించాలని, పర్యాటకుల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు పూర్తయిన అనంతరం అధికారికంగా సందర్శనకు అనుమతి ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 29:** విద్యా వ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను సందర్శించి వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంస్థల అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యా సంవత్సరం ప్రారంభమైనందున జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరుగుతుందని, విద్యాశాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460